కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు

● అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ● కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, జనవరి 20: నాఫెడ్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలతో అలంపూర్ నియోజకవర్గ రైతులకు మేలు చేకూరుతుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డీఎం భాస్కర్‌రెడ్డి, కలుగోట్ల పీఏసీసీఎస్ చైర్మన్ గజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అలంపూర్ నియోజకవర్గంలో నల్లరేగడి భూములు ఉండడంతో ఏ పంటలు సాగుచేసినా అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువకపోవడంతో రైతుల ఆశించిన స్థాయిలో పంటలు దిగుబడి రాలేదన్నారు. ప్రభుత్వం ధరల స్థిరీకరణ పాలసీని అమలు చేస్తున్నందున రోజువారీ మార్కెట్ ధరలకు అనుగుణంగా కందులకు అత్యధికంగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలోనే కందులను విక్రయించాలన్నారు. అనంతరం ఫైర్‌స్టేషన్‌కు మిషన్ భగీరథ తాగునీటి కోసం ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయించాలని సిబ్బంది ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే అగ్నిమాపక కేంద్రానికి ప్రత్యేక తాగునీటి లైన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఏ సక్రియానాయక్, మార్కెట్ యార్డు కార్యదర్శి ఎల్లస్వామి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చాంద్‌బాషా, రామన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలి

● కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 20 : పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మంజూరై పెండింగ్, ప్రోగ్రెస్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. పీఆర్ పరిధిలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మన ఊరు మన బడిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగాపూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులకు సంబంధించి 13పనుల్లో 11 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ 15వ ఆర్థిక సంఘం కింద 62 సబ్ సెంటర్లు మంజూరయ్యాయని, వాటికి సంబంధించి భూ సేకరణలో సమస్యలుంటే పరిష్కారం దిశగా తాసీల్దార్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఎంఎన్ ఆర్డీస్ కింద మంజూరైన 21గ్రామ పంచాయితీ భవనాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్రూం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్డీఎఫ్ గ్రాంట్ కింద ఇంకా ప్రారంభం కానిపనులను ఇప్పుడే గ్రౌండ్ చేయవద్దని సూచించారు. సమావేశానికి హాజరు కాని ఇద్దరు ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ ఏఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సమావేశంలో పీఆర్ ఈఈ మల్లయ్య, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి , డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటిని సరఫరా చేయాలి

పల్లె, పట్టణంలోని ప్రతి ఇంటికీ అవసరమైన మేరకు మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ మిషన్ భగీరథ, ఉపాధి హామీ పనులపై ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలకు స్థలం గుర్తించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. 2024కు హరితహారం ప్రణాళిక సిద్ధం చేయాలని, నర్సరీల ఏర్పాటుకు నాణ్యమైన మట్టిని సేకరించడం నాణ్యమైన విత్తనాలు వేసి స్థానికంగానే మంచి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింహులు, మిషన్ భగీరథ ఎస్ఈ హెచ్ జగన్‌మోహన్‌రావు, ఎంపీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం

గురుతరబా ధ్యతవ్యవ హరించినవిద్యా ర్థినులు

వడ్డేపల్లి, జనవరి 20: వడ్డేపల్లి కేజీబీవీలో శనివారం ప్రత్యేకాధికారి పద్మ ఆధ్వర్యంలో స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గురుతర బాధ్యత వ్యవహరించి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సూర్యకిరణ్, చెన్నమ్మ, అంబికాబాయి, లక్ష్మి, మెరాజ్, భాగ్యరేఖ, మాలతి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లీజుకు ఇవ్వబడును

★ఎదిర, యేనుగొండ 60 ఫీట్ రోడ్డుపై NALA అనుమతి పొందిన 2 ఎకరాల భూమి కమర్షియల్ లీజుకు ఇవ్వబడును, సంప్రదించండి: Cont: **9182290131**

NT-MBNR

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.

NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319418-All

BUSINESS OFFER

★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.

NT-319806

PLOT FOR SALE

★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్ర: 9880005588.

NT-319807

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రత్యేక క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గోపాల్‌పేట, జనవరి 20 : శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్‌ను విజయవంతం చేసేందుకు బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం గోపాల్‌పేట, రేవల్లి మండలాల పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను ఆయన సందర్శించారు. తాడిపర్తిలోని 250, 251,252 గోపాల్‌పేటలోని 262-267 పోలింగ్ కేంద్రాలు, రేవల్లి మండల పరిధిలోని 277,278 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల పరిధిలో కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్ల ఫారంలు, జాబితాలను ఆయన పరిశీలించారు. అదే విధంగా చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలు, డబుల్ ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫొటోలు, భౌగోళిక పరంగా ఉన్న ఎర్రర్స్ తొలగించి ఆన్‌లైన్‌లో తక్షణమే అప్ డేట్ చేయాలని అధికారులకు సూచించారు. కేశంపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలపై సూచనలు చేశారు. కేశంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో వంటశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గోపాల్‌పేట తాసీల్దార్ శ్రీనివాసులు, రేవల్లి తాసీల్దార్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో ఓటరు నమోదు క్యాంపెయిన్‌పో లింగ్ కేంద్రాన్నిప రిశీలిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

డబుల్ ఓటర్లను తొలగించాలి

● గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల/గద్వాల రూరల్, జనవరి 20 : ఓటరు జాబితాలోని డబుల్ ఓట్లు ఉన్నవారి ఇంటికి బీఎల్‌వోలు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తర్వాత వారి ఆమోదంతో తొలగించాలని కలెక్టర్ బీఎం సంతోష్ బూత్‌స్థాయి అధికారులను ఆదేశించారు. స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్లను శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులకు వీలుగా పోలింగ్ పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని 218, 264, 265 పోలింగ్ కేంద్రాలతోపాటు జమ్మిచేడు ప్రభుత్వ పాఠశాలలో 244, 245, 246, 247 , 298, 299, 300, 301 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆదివారం ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూత్‌లలో కొనసాగుతాయని చెప్పారు. 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంపై అవగాహన కల్పించాలన్నారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలను గుర్తించి రిమార్క్‌లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను బీఎల్‌వోలకు ఇచ్చి ఇంటింటి సర్వేద్వారా పరిశీలించి నివేదిక రూపొందించి అందజేయాలన్నారు. మృతి చెందిన ఓటరు మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుంచి సేకరించి పరిశీలించిన తర్వాత ఓటును తొలగించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాల మార్పు జరిగి ఉంటే ఈ విషయం క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, తాసీల్దార్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

గద్వాలలో పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్వోలతో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెద్దమందడి, జనవరి 20 : త్వరలో జరుగబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పదో తరగతి మాదిరి పరీక్షలను ఆయన పరిశీలించారు. తెలుగు పరీక్ష రాస్తున్న విద్యార్థులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా హెచ్ఎం, ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు ప్రణాళికలను రూపొందించుకొని విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి వర్క్‌బుక్స్‌ను పరిశీలించారు. తాసీల్దార్ కిషన్, ఎంఈవో జయశంకర్, హెచ్ఎం గోపీనాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పెద్దమందడి మండలంలో..

మండల కేంద్రంలో నిర్వహించిన ఓటరు నమోదు ప్రత్యేక కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివారం పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిషన్, ఆర్ఐ తిరుపతయ్య, ఎంపీవో, బీఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

వర్క్‌బుక్స్‌నుప రిశీలిస్తున్నఅద నపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

మద్దకల్, జనవరి 20 : మండలకేంద్రంలోని పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. 153, 154, 155, 156 స్టేషన్లను సందర్శించి బీఎల్‌ఓలతో ఓటరు జాబితా అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబల్ ఓట్లను గుర్తించి డిలీట్ చేయాలని సూచించారు. అలాగే పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, సిబ్బంది రవీందర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు నమోదు

ఇటిక్యాల, జనవరి 20: ఓటరు నమోదను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పెద్దదిన్నెలోని పోలింగ్ స్టేషన్ 5, 6 కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు సూచనలు చేశారు. డబుల్ ఓటర్ల తొలగింపు చనిపోయిన వారి పేర్లను డెత్ సర్టిఫికెట్ ఆధారంగా తొలగించాలన్నారు. అలాగే ఓటరు జాబితాలో తప్పులుంటే సరిచేసి తుది జాబితాకు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆయన లక్ష్మీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అజిత్‌కుమార్ ఉన్నారు.

ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

అయిజ, జనవరి 20: 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆర్డీవో చంద్రకళ బీఎల్వోలను ఆదేశించారు. శనివారం పట్టణంలో 9 పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పరిశీలించారు. ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఓటరు జాబితాలో సవరణ, పోలింగ్ కేంద్రం మార్పుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థలతోపాటు కార్యాలయాల్లో ఓటుహక్కు ప్రాధాన్యతపై చర్చలు, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఓటరు దినోత్సవంలో ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. స్పెషల్ క్యాంపెయిన్‌ను పక్కాగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ షాహెదాబేగం, ఆర్ఐ దుర్గాసింగ్ పాల్గొన్నారు.

క్రీడలతో మెరుగైన ఆరోగ్యం

● గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, జనవరి 20 : పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించడంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, క్రీడలతో మెరుగైన ఆరోగ్యాన్ని పొందుతారని ఎస్పీ రితి రాజ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును శనివారం ఏఎస్పీ రవి, బీచుపల్లి 10వ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు వెంకటేశ్వర్లు, ఇమ్మానియేల్, భగవంత్ రెడ్డి, రామస్వామి, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, హరీఫ్, బెటాలియన్ అధికారులు సాంబశివరావు, సతీశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన ఉండాలి

● అలంపూర్ సివిల్ జడ్జి కవిత

ఉండవెల్లి, జనవరి 20: బాలలు హక్కులు, చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత పేర్కొన్నారు. మండలంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 14ఏండ్ల బాల, బాలికలు విద్యాహక్కు చట్టాన్ని వినియోగించుకోవడంతోపాటు బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా 1098కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మలత, లాయర్లు మధు, గజేందర్ పాల్గొన్నారు.

వనపర్తిలోఅవ గాహనకల్పి స్తున్న కౌన్సిల్ సభ్యుడు బాలనాగయ్య

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

వనపర్తి టౌన్, జనవరి 20: విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కౌన్సిల్ సభ్యులు బాలనాగయ్య అన్నారు. శనివారం వనపర్తి పట్టణ సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాలలో లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో న్యాయ వ్యవస్థ పౌరులకు అత్యుత్తమ సేవలందిస్తుందని వివరించారు. మహిళలు, విద్యార్థులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. న్యాయం అందరికీ అందాలనే లక్ష్యంతోనే న్యాయ వ్యవస్థలో లోక్ అదాలత్ పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో సఖీ లీగల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ తిరుమలేశ్, ఉపాధ్యాయులు రాము, వెంకటేశ్ ఉన్నారు.

ఆలయ భూములను సాగులోకి తేవాలి

అలంపూర్, జనవరి 20: ఆలయ భూముల్లో ఏపుగా పెరిగిన కంపచెట్ల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆలయ పాలక మండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు పేర్కొన్నారు. శనివారం ఆలయ భూములను ఈవో పురేందర్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. కంపచెట్లతో ఉన్న భూములను సాగుకు అనువుగా మార్చాలని సూచించారు. బీడుగా ఉంచకుండా కౌలుకు ఇవ్వడం వల్ల ఆలయానికి ఆదాయం పెరుగుతుందన్నారు. జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ భూముల కౌలు రుసుం చాలా వరకు పెండింగ్‌లో ఉందని, వెంటనే చెల్లించాలని సూచించారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ కాంత్, చంద్రయ్యచారి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో హాజరుశాతం పెంచాలి

అయిజ, జనవరి 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈవో ముషాయిదా బేగం అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. శనివారం మండలంలోని భూంపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు అందేలా చూడాలన్నారు. గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని సూచించారు. అంతకుముందు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ తీరును పరిశీలించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి విచారణ

వడ్డేపల్లి, జనవరి 20: మండలంలోని జూలేకల్‌లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాసీల్దార్ జ్యోతి శనివారం నేరుగా గ్రామానికి వెళ్లి రైతులతో విచారణ చేపట్టారు. గ్రామంలో ఏకంగా 36 రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి గ్రామానికి వెళ్లి రైతులతో సమావేశమయ్యారు. అనంతరం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. బీఎల్‌వోలతో రెండురోజులు ప్రత్యేక ఓటరు శిబిరాలు ఏర్పాటు చేశామని ఓటరు జాబితాలో సవరణలు చేసుకోవచ్చన్నారు.

'చెకుముఖి'ని విజయవంతం చేయాలి

కొత్తకోట, జనవరి 20 : జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో ప్రభుత్వ సమగ్ర శిక్షణ సహకారంతో చెకుముఖి సైన్స్ సంబురాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దేవని ప్రవీణ్‌కుమార్ , ఎంఈవో కృష్ణయ్య అన్నారు. శనివారం వారు జన విజ్ఞాన వేదిక సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో 8,9,10 తరగతి విద్యార్థులు పాల్గొనాలని, నాలుగు దశల్లో సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహిస్తామన్నారు. ఈ నెల 23న పాఠశాల స్థాయి, 27న మండల స్థాయి, ఫిబ్రవరి 3న జిల్లా స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం నిర్మలాదేవి, రాజవర్ధన్‌రెడ్డి, రఘు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణ, పద్మావతి, విజయలక్ష్మి, రమేశ్, సలీం, సత్యనారాయణ పాల్గొన్నారు.

లాభాల్లో వనపర్తి పీఏసీసీఎస్

● రూ.2కోట్లకు పైగా ప్రాఫిట్‌తో ముందంజ
● వనపర్తి పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రావు

వనపర్తి, జనవరి 20 : జిల్లాలోనే ప్రప్రథమంగా లాభాల్లో నడుస్తూ గ్రేడ్ ఏ స్థాయికి వనపర్తి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఎదుగుతుందని పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రావు వివరించారు. శనివారం వనపర్తి పట్టణ కేంద్రంలోని పీఏసీసీఎస్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మొత్తం 1,267మందికిగానూ 964మందికి రుణమాఫీ జరిగిందని, ఇంకా 303మందికి రావాల్సి ఉందన్నారు. రుణమాఫీ అయిన రైతులకు 532మందికి తిరిగి రుణాలు రూ.4కోట్లకుపైగా ఇచ్చామని తెలిపారు. 2019లో రూ.1,60,442తో మొదలైన పీఏసీసీఎస్‌ను 2022-23 సంవత్సరానికి రూ.2కోట్ల ప్రాఫిట్‌కు తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో మండలంలోని చిమనగుంటపల్లి శివారులో ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారని, దానిలో నాబార్డు నిధులతో గోదాం, రోడ్డు సైడ్ దుకాణాలకు కలిపి శంకుస్థాపనలు చేశారని తెలిపారు. సింగిల్ విండో ద్వారా ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటికి సంబంధించి డబ్బులు కొంత ఆలస్యమైనా రైతుల ఖాతాలో జమ అయ్యాయన్నారు. దానికి సొసైటీ రైతులకు డబ్బులు వేయడం లేదని, ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొంతమంది నాయకులు అవగాహన రాహిత్యంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోతులపల్లి రాజుసాగర్, డైరెక్టర్లు తిరుమలయ్య, ఆవుల నాగన్న కొమ్ము బాలయ్య, సీఈవో గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రావు

హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

● గద్వాలకలె క్టర్ సంతోష్

గద్వాల, జనవరి 20 : జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు వాహనదారులు సీట్ బెల్టు, హెల్మెట్ ధరించి నడిపేలా రవాణ, పోలీస్‌శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. కలెక్టరేట్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2024పోస్టర్‌ను శనివారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడంతో సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని అన్నారు. బైక్ వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలని అవి ప్రమాదం జరిగినప్పుడు మన ప్రాణాలను కాపాడుత